ప్రజాశక్తి

మంగళవారం 5 నవంబర్ 2024 5 విజయనగరం



కామేశ్వరరావుకు వాద్య ప్రవీణ బిరుదు

ప్రజాశక్తి-విజయనగరంకోట

విజయవాడలో ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ సంగీత సంస్థవారు ఈనెల 3న విజయనగరం పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, వేణుగాన విద్వాంసులు మోడెకుర్తి వెంకట కామేశ్వర రావుకు 'సునాద వేణు వాద్యప్రవీణ' అనే బిరుదుతో ఘనంగా సత్కరించారు. కామేశ్వరరావు ప్రస్తుతం రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ లో సీనియర్ వేణుగాన అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. సత్కార గ్రహీత కామేశ్వరరావును మ్యూజిక్ అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి,అధ్యాపకులు డాక్టర్ పద్మప్రియ, శారద, శిరీష, వంశీకృష్ణ, రామ చరణ్, భానుహర్ష, బాలాజిస్వామి, రవికుమార్, కాళ్ల నిర్మల, మహేశ్వరరావు, ఉమ, రంగాజి అభినందనలు తెలిపారు. అకాడమీ సభ్యులు డాక్టర్ డి.వి.శ్రీకాంత్, ఉసిరికల చంద్రశేఖర్ రావు, మేఘరాజ్ రాఠీ, కాపుగంటి రవి, డాక్టర్ రాధికారాణి, చిన వీరభద్ర రావు, సంగీతాభిమానులు, విద్వాంసులు ప్రశంసించారు.

వసతిగృహాలను వదిలేశారు

కానరాని హెల్త్ చెకప్‌లు

● హెల్త్ చెకప్‌కు నోచని విద్యార్థులు ● అధ్వానంగా గదులు ● సౌకర్యాలూ కరువే

వసతి కేంద్రాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు అన్నీ అవస్థలే. పేదరికంతో ప్రభుత్వ వసతిగృహాల్లో ఉండి విద్యనభ్య సించాలని ఎంతో ఆశగా చేరిన విద్యార్థులకు గత ప్రభుత్వం చుక్కలు చూపిస్తే నేడున్న టిడిపి కూటమి ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. ఎవరు అధికారంలో ఉన్నా పట్టించుకున్న పాపాన పోలేదు. మౌలిక వస తుల కల్పనలోనూ ప్రభుత్వాలు విఫలమయ్యాయి. సరైన సౌకర్యాలు లేకపోవడంతో వసతి గృహాల్లో ప్రవేశాలు సైతం తగ్గిపో యాయి. నగరంలోని బిసి వసతిగృహంలో ఏడో తరగతి విద్యార్థి విద్యార్థి కొణతాల శ్యామలరావు (12) మరణించడంతో అధికార యంత్రాంగం వసతి సమస్యలు, మెడికల్ క్యాంపు లు వంటివి ఏర్పాటు చేస్తూ హంగామా చేస్తోంది.

వసతిగృహంలో ఇరుకు గదులు

అధ్వానంగా ఉన్న మరుగుదొడ్లు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం ఉమ్మడి జిల్లాలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి వసతిగృహాలు 89 వరకు ఉన్నాయి. వీటిల్లో 9,400 మంది విద్యార్థులు ఉండాలి. అయితే సగం మంది కూడా చేరలేదు. అరకొర వసతుల నడుమే వీరు ఇన్నేళ్లు చదువులు సాగించారు. పాఠశాల విద్యతో పాటు పది, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇతర కోర్సులు పూర్తయిన వారిలో కొందరు ఇళ్లకు వెళ్లిపోయారు. దీంతో ఈ ఏడాది పునరుద్ధరణకు 4,500 మంది మాత్రమే ముందుకొచ్చినట్లు తెలుస్తుంది. మన్యం జిల్లాలోని 38 వసతిగృహాల్లో 4,100 మంది ఉండగా.. ఈ విద్యా సంవత్సరంలో 1,652 మంది మాత్రమే రెన్యువల్ చేసుకొని హాస్టళ్లలో చేరారు.

అధ్వాన స్థితిలో వసతిగృహాలు

జిల్లాలో వసతిగృహాలు అత్యంత ఆధ్వానంగా ఉన్నాయి. తలుపులు, కిటికీలకు మెస్‌లు లేకపోవడంతో దోమలు విజంభించి విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారు. మరోవైపు విద్యార్థులకు దోమ తెరలు, దుప్పట్లు, జంబుకాణాలు ఇవ్వలేదు. చాలా కాలంగా భవనాలకు సంబంధించి చిన్నపాటి మరమ్మ తులు కూడా చేయలేదు. ప్రస్తుతం భవనాలన్నీ ఆధ్వాన స్థితిలో దర్శనమిస్తున్నాయి. కొన్ని కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. విద్యార్థులను అక్కడి నుంచి తరలించాల్సి ఉన్నా ఆర్థికభారంతో అధికారులు ముందడుగు వేయడం లేదు. మరో వైపు తాజాగా మృతి చెందిన విద్యార్థి ఉంటున్న వసతి గృహంలో 102 మంది విద్యార్థులు ఉంటే వారికి కేవలం ఆరు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. వాటికి కూడా తలుపులు లేవు. మరుగుదొడ్లు లోపలికి వెళ్లాలంటేనే హడలిపోయే పరిస్థితి ఉంది. అది పాత భవనం కావడంతో శిథిలావస్థలో ఉంది. ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. గోడలు పెచ్చులూడి, ఇరుకైన గదులు, చీకటి గదుల్లో ఉంటున్న దయనీయమైన పరిస్థితి నెలకొంది. జిల్లాలో అద్దె భవనాల్లో ఉన్న వసతి గృహాల్లో ఇటువంటి పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ వసతి గృహాలను మెరుగుపర్చాలి ఉంది.

వసతి గృహాల్లో ఎప్పటి కప్పుడు మెడికల్ క్యాంపులు నిర్వహించ చాల్సి ఉంది. చాలా కాలంగా హెల్త్ చెకప్ జరగడం లేదని విద్యార్థులు అంటున్నారు. వారానికి ఒక సారి మెడికల్ క్యాంపు లు నిర్వహిస్తే ఆదివారం జరిగిన ఘటన జరగకుండా ఆగే అవకాశం ఉండేది. ఆదివారం జరిగిన ఘటనతో సోమవారం మెడికల్ సిబ్బంది వచ్చి విద్యార్థులకు మెడికల్ చెకప్ లు చేపట్టారు. ప్రతి వారం ఇలా చెకప్‌లు చేసి ఉంటే ఆ విద్యార్థిని కాపాడుకునే అవకాశం ఉండేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

11 వరకు నామినేషన్ల స్వీకరణ

- విజయనగరం, పార్వతీపురంలో పోలింగ్ కేంద్రాలు
- జిల్లాలో 727 మంది ఓటర్లు
- 8వ తేదీ వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ
- రిటర్నింగ్ అధికారిగా జెసి సేతు మాధవన్
- ప్రశాంత ఎన్నికకు అన్ని పార్టీలూ సహకరించాలి
- అఖిలపక్ష సమావేశంలో కలెక్టర్ అంబేద్కర్

అఖిల పక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అంబేద్కర్

ప్రజాశక్తి-విజయనగరంకోట

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశామని జిల్లా ఎన్నికల అధికారి బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైందన్నారు. ప్రతిరోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. ఈనెల 11 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించడం ద్వారా శాసనమండలి స్థానిక సంస్థల నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ఎన్నికలో పోటీచేసే అభ్యర్థులు సహకరించాలని జిల్లా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే డిసెంబరు 2వ తేదీ వరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వుంటుందన్నారు. జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎస్.సేతుమాధవన్ తో కలసి జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. శాసన మండలి ఉప ఎన్నికకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ఈనెల 2న ప్రచురించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 727 మంది ఓటర్లు వున్నారని, వీరిలో పార్వతీపురంలో 325 మంది వుండగా ఇందులో పురుషులు 132, మహిళలు 193 వున్నట్టు తెలిపారు. విజయనగరం జిల్లాలో మొత్తం 402 మంది ఓటర్లు వుండగా వీరిలో 239 మంది మహిళా ఓటర్లు, 163 మంది పురుష ఓటర్లు వున్నట్టు పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ముసాయిదా జాబితాపై తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను 8వ తేదీలోగా తెలియజేయవచ్చన్నారు. అభ్యంతరాలను పరిశీలించి నవంబరు 10న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామన్నారు.

నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

ఉప ఎన్నిక నిర్వహణకు సంబంధించి సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశామని జిల్లా ఎన్నికల అధికారి డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లు స్వీకరణ కూడా ప్రారంభమయ్యిందన్నారు. ప్రతిరోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. నవంబరు11న మధ్యాహ్నం వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, 12న నామినేషన్ల స్క్రూటినీ వుంటుందని, 14న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం వుందన్నారు. శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం పార్వతీపురం, విజయనగరం ఆర్‌డిఒ కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు కలెక్టర్ తెలిపారు. నవంబరు 28న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. డిసెంబరు 1న ఓట్లలెక్కింపు జరుగుతుందన్నారు. డిసెంబరు 2నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణకు జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని, విజయనగరం, పార్వతీపురం జిల్లా రెవిన్యూ అధికారులు ఎఆర్‌ఒలుగా వ్యవహరిస్తారని తెలిపారు. సమావేశంలో డిఆర్‌ఒ ఎస్.శ్రీనివాస మూర్తి, డిఎస్‌పి శ్రీనివాసరావు, టిడిపి ప్రతినిధి ఐవిపిరాజు, బిఎస్‌పి ప్రతినిధి సోములు, వైసిపి, కాంగ్రెస్ తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ లక్ష్యం..

3.40 లక్షల టన్నులు

- మూడో వారం నుంచి ఆర్‌ఎస్‌కెల ద్వారా కొనుగోలు
- గోనె సంచులు ఉచితంగా సరఫరా ● లేబర్, రవాణా ఛార్జీల భారం ప్రభుత్వానిదే
- ధాన్యం సేకరణ సిబ్బంది శిక్షణలో జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్

ప్రజాశక్తి-విజయనగరంకోట

మాట్లాడుతున్న జెసి సేతు మాధవన్

జిల్లాలో ఈ ఏడాది 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ తెలిపారు. రైతుల నుంచి ధాన్యం సేకరణను నవంబరు మూడో వారం నుంచి ప్రారంభించనున్నట్టు చెప్పారు. జిల్లాలో నవంబరు 15 తర్వాత వరికోతలు మొదలయ్యే అవకాశం వుందని, మూడో వారం నుంచి ధాన్యం వస్తాయని ఆశిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని రైతుసేవా కేంద్రాల ద్వారా కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే సాంకేతిక సహాయకులు, డేటా నమోదు ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నగరంలోని ఆనందగజపతి ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు.

రైతులు తమ ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు లోబడే విధంగా మెరుగుపరచి సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ-పంట నమోదు చేసుకొని ఈ-కెవైసి పూర్తయిన రైతులు, తమ ధాన్యం విక్రయించేందుకు సిద్ధమైన రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. అవసరమైన గోనె సంచులను ఉచితంగా సరఫరా చేస్తామని, ఒకవేళ రైతులు వాటిని స్వయంగా సమకూర్చుకొంటే అందుకు అయిన ఖర్చులను ప్రభుత్వం లెక్కల ప్రకారం ఆ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలోకి ధాన్యం సొమ్ముతో సహా చెల్లిస్తుందన్నారు. కల్లంలో ధాన్యాన్ని సంచుల్లో నింపడం, తూకం వేయడం, సంచులు కుట్టడం, వాటిని వాహనంలోకి లోడ్ చేయడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ధాన్యాన్ని వాహనంలోకి లోడ్‌చేసిన తర్వాత కల్లం నుంచి రైతులు కోరిన మిల్లుకు చేర్చేవరకు దూరం ఎంతైనా రవాణా చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. సాధారణ రకం(కామన్) క్వింటా(100 కేజీలు)కు రూ.2300, 40 కేజీలకు రూ.920, 80కేజీలకు రూ.1840 వంతున కనీస మద్దతు ధర చెల్లిస్తామని తెలిపారు. గ్రేడ్-ఎ రకం ధాన్యానికి రూ.2320, 40 కేజీలకు రూ.928, 80 కేజీలకు రూ.1856 ధర చెల్లిస్తామని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మీనాకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు, జిల్లా సహకార అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా

శంబంగి? గొర్లె?

- ఆశలపల్లకిలో మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు
- అభ్యర్థి కోసం టిడిపి వెతుకులాట?

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు లేదా జామి మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవి కుమార్ పేర్లు వినిపిస్తున్నాయి. నెల్లిమర్ల, విజయనగరం, కురుపాం నియోజకవర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, కోలగట్ల వీరభద్రస్వామి, పాముల పుష్ప-శ్రీవాణి కూడా సీటు కోసం ఆశపడుతున్నట్టుగా తెలుస్తోంది. వైసిపికి స్పష్టమైన మెజార్టీ ఓటింగ్ ఉండడంతో టిడిపి తరపున పోటీచేసేందుకు ముందుకు వచ్చేందుకు వెనుకాడుతున్నారు. అయితే, వైసిపి అభ్యర్థిని బట్టి ఎవరినైనా పోటీకి దింపాలా లేక విశాఖలో మాదిరిగా పోటీ నుంచి తప్పుకోవాలన్న అన్న అంశాన్ని నిర్ణయించుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని 34 మండలాల (9అసెంబ్లీ నియోజకవర్గాలు) పరిధిలో ఈ ఎన్నిక జరగనుంది.

ఈ లెక్కన జిల్లాలో 549 ఎంపిటిసి, 34 జెడ్పీటిసి, 160 కౌన్సిలర్లు, కార్పొరేటర్, 9 నియోజకవర్గ స్థానాలు ఉన్నాయి. ఈ లెక్కన మొత్తం 743 మంది ఓటర్లు కాగా, ఇందులో 9మంది ఎంపిటిసి సభ్యులు రాజీనామా చేయడంతో ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీరిలో వైసిపికి చెందిన వారు 578 మంది, టిడిపికి చెందిన ఓటర్లు 155 మంది ఉన్నారు. ఒకరు ఇండిపెండెంట్, 9 మంది రాజీనామా చేయడం లేదా, మృతి చెందారు. ఈ నేపథ్యంలో వైసిపి నుంచి ఆశావహులు ఎక్కువ మందే ఉన్నారు. ఇప్పటికే విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పదవిని మన జిల్లాకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కట్టబెట్టిన సంగతి తెలిసిందే. పార్టీ తరపున శాసన మండలి ప్రతిపక్ష నేతగా కూడా అవకాశం లభించింది. ఈనేపథ్యంలో ఈసారి ఇతర సామాజికవర్గానికి అవకాశం కల్పించాలని పార్టీ భావించినట్టుగా తెలిసింది. ఇదే ఖాయమైతే బడ్డుకొండ అప్పలనాయుడు ఆశపడుతున్నప్పటికీ అవకాశం దక్కకపోవచ్చనే ప్రచారం జరుగుతోంది. విజయనగరం జిల్లాకు చెందిన బొత్సకు విశాఖలో అవకాశం ఇచ్చిన నేపథ్యంలో ఈసారి పార్వతీపురం జిల్లాకు ఇవ్వదలిస్తే తమకు అవకాశం పుష్పశ్రీవాణి కోరుతున్నట్టుగా చర్చనడుస్తోంది. కోలగట్ల కూడా అవకాశం కోసం ఎదురు చూస్తున్నట్టు నగరంలోని ఆ పార్టీ నాయకుల నోట వినిపిస్తోంది. వాస్తవానికి ఇప్పటికే బొత్సకు అవకాశం ఇచ్చినందున ఉమ్మడి జిల్లాలో మెజార్టీ జనాభాగల ఇతర సామాజికవర్గానికి ఇవ్వాలని నిర్ణయానికి పార్టీ వచ్చినట్టుగా సమాచారం. ఈలెక్కన బొబ్బిలి, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చినప్పల నాయుడు, కడుబండి శ్రీనివాసరావు పేర్లు పరిశీలనకు వచ్చినట్టు తెలిసిందే. వీరిలో కడుబండి ఇప్పటికే సున్నితంగా తిరస్కరించడంతో పాటు గత ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన గొర్లె రవికుమార్ పేరును పరిశీలించాలని పార్టీకి సూచించారని తెలిసింది. దీంతో, రవికుమార్‌తో ఇప్పటికే గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మాట్లాడారని, ఆ తరువాత శాసన మండలి నేత బొత్స సత్యనారాయణను రవికుమార్ కలిశారని వారి అనుచరులు చెబుతున్నారు.

శంబంగి వెంకట చినప్పలనాయుడు గొర్లె రవికుమార్

అవకాశమిస్తే పోటీ చేస్తాం : పతివాడ

అధిష్టానం అవకాశమిస్తే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థిగా తమ కుటుంబం నుంచి పోటీ చేస్తామని మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు కుమారుడు పతివాడ అప్పలనాయుడు తెలిపారు. తన తండ్రి నారాయణస్వామినాయుడు జిల్లాలో ఎవరికీ పరిచయం అక్కర లేదన్నారు. తాము పార్టీకి విదేయులమని,తమ కుటుంబం పార్టీ కోసం ఆహర్నిశలూ పనిచేస్తోందని అన్నారు. అధిష్టానం తమకు అవకాశం ఇవ్వాలని కోరారు.

విద్యార్థుల జీవితాలతో ఫార్మసీ కళాశాల ఆటలు

జెఎన్‌టియు వద్ద ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన ఆందోళన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

తగరపువలస వద్ద ఉన్న ఇమ్మానియేల్ ఫార్మసీ కళాశాలలో ఉన్న విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం జెఎన్‌టియు వద్ద సోమవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు జె. రవికుమార్ మాట్లాడుతూ ఇమ్మానియేల్ ఫార్మసీ కళాశాలలో ఒకపక్క విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ , యూనివర్సిటీ నిబంధనలను ప్రిన్సిపాల్ వై.రాజనందస్వామి తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ఈ సంవత్సరం ప్రిన్సిపాల్ చెప్పినంత ఫీజు కట్టినా , ప్రాక్టికల్ పరీక్షలకు హాజరై పరీక్షలు రాసినా, ఒక సైకో మాదిరిగా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడే విధంగా 18 మందికి ఆబ్సెంట్ వేసి ఫెయిల్ చేయడం దుర్మార్గమని అన్నారు. అధ్యాపకులతో సంబంధం లేకుండా ప్రిన్సిపాల్ విద్యార్థులను ఫెయిల్ చేయడం ఆయన నిరంకుశ విధానానికి నిదర్శనమని అన్నారు. కళాశాల యాజమాన్యం కూడా ప్రిన్సిపల్ వైఖరిని సమర్థించడం సిగ్గుచేయడానికి విమర్శించారు. తక్షణమే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆ కళాశాల ప్రిన్సిపాల్ ని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కక్ష్యపూరితంగా ఫెయిల్ చేసిన విద్యార్థులను ఇంటర్నల్ మార్క్స్ వేసి పాస్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రిజిస్ట్రార్‌ను కలిసి వినతి అందజేశారు. స్పందించిన యూనివర్సిటీ రిజిస్ట్రార్ వారంరోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి రమేష్, జిల్లా కమిటీ సభ్యురాలు భారతి, కళాశాల విద్యార్థులు గణేష్, తేజ, చందు, ప్రసన్న ,మౌనిక, పావని తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న విఆర్‌ఎలు

సమస్యల పరిష్కారానికి

విఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద విఅర్‌ఎ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 700 మంది విఆర్‌ఎలు రెవెన్యూ వ్యవస్థలో క్రింది స్థాయి ఉద్యోగులుగా పనిచేస్తున్నారన్నారు. వీరిలో అత్యధికులు దళితులు, ఆర్థికంగా వెనుకబడిన వారు చాలి,చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతూ జీవితాలను గడుపుతున్నారన్నారు. విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలని గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లామన్నారు. అయినప్పటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదు సరికదా విఅర్‌ఎలను జగన్మోహన్ రెడ్డి మోసం చేశారన్నారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, సిసిఎల్‌ఎ గతంలో ఇచ్చిన రూల్స్ కు విరుద్ధంగా ప్రస్తుత సిసిఎల్‌ఎ రాత్రిపూట విఆర్‌ఎ లు నైట్ వాచ్ మెన్ డ్యూటీలు, ఇసుక రీచ్ వద్దడ్యూటీలు చేయాలని మెమో జారీచేయడం బాధాకరమన్నారు. అదేవిధంగా మన జిల్లాలో అధికారుల ఇళ్ళవద్ద కూడా డ్యూటీలు చేయాలని, లేదంటే ఉద్యోగాలు పీకేస్తామని బెదిరిస్తున్నారన్నారు. తక్షణమే ఆ ఉత్తర్వులు ఉప సంహరించుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్లు వీఆర్వో తదితరు పోస్టుల్లో అర్హులైన విఆర్‌ఎలను నియమించడం ద్వారా ప్రమోషన్లు కల్పించి వారికి న్యాయం చేయాలని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వారందరిని విఆర్‌ఎ లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. చీపురుపల్లి ఆర్డీవో తమ ఇంటి వద్ద విఆర్‌ఎలతో డ్యూటీ చేయించుకునే పద్ధతిని విడనాడాలన్నారు. ధర్నా లో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.గురుమూర్తి, జి.వెంకన్న, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని

మున్సిపల్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-బొబ్బిలి

పట్టణంలోని పాకివీధి పక్కనున్న ఖాళీ స్థలంలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సోమవారం మున్సిపల్ కార్యాలయాన్ని మున్సిపల్ కార్మికులు ముట్టడించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.శంకరరావు మాట్లాడుతూ పాకివీధి పక్కనున్న ఖాళీ స్థలంలో మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని 1990లో ఒక్కొక్కరి నుంచి రూ.361 చొప్పున అప్పటి మున్సిపల్ అధికారులు కట్టించుకున్నా, నేటికీ పట్టాలు ఇవ్వలేదన్నారు. ఖాళీ స్థలంలో కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించడం అన్యాయమన్నారు. దౌర్జన్యంగా పనులు చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయకుండా పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఎస్.గోపాలం, సభ్యులు యుగంధర్, ప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

గజపతినగరం ప్రధాన రహదారిలో టిడిపి ఫ్లెక్సీలు

ప్రజాశక్తి-గజపతినగరం, వేపాడ

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఐదు రోజులైనా జిల్లాలో ఎన్నికల కోడ్‌ను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. గజపతినగరంలో ప్రధానరహదారిపై ఉన్న అధికార పార్టీ ఫ్లెక్సీలను నేటికీ తొలగించకపోవడమే అందుకు నిదర్శనం. అధికార పార్టీ నాయకులంటే భయమో, లేక ఎన్నికల నిబంధనలంటే చిన్నచూపో తెలియదు గానీ అధికారులు.. నిత్యం తిరిగే మార్గంలోని ఫ్లెక్సీలను చూసీ చూడనట్లు వదిలేశారు. వేపాడ మండల కేంద్రంలో ప్రభు త్వ కార్యాల యాలకు కూతవేటు దూరంలో ఉన్న ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ విగ్రహాలకు నేటికీ ముసుగు లు తొడగలేదు. అధికారుల బాధ్యతారాహిత్యంపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.

వేపాడలో ముసుగు వేయకుండా వదిలేసిన విగ్రహాలు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ

పాల ధరను పెంచకుంటే

విశాఖ డెయిరీని ముట్టడిస్తాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

తగ్గించిన ఆవుపాల ధరను పెంచి, యథావిధిగా కొనసాగించుకుంటే విశాఖ డెయిరీని ముట్టడిస్తామని వక్తలు హెచ్చరించారు. పట్టణంలోని సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో ఎపి పాల రైతుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటుచేశారు. పాల రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు లోకవరపు ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో వ్యవసాయం జీవనాధారమని తెలిపారు. సరైన నీటి వనరులు లేక కరువుతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితుల్లో గ్రామీణ రైతులు, వ్యవసాయ కూలీలు సగభాగం పశు పోషణ చేస్తూ పాల ద్వారా వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. పశుపోషణ ఖర్చులు పెరిగాయని, పాలధర మాత్రం పెరగక పోగా తగ్గించడం దారుణమ న్నారు. విశాఖ డెయిరీకి ఉత్తరాంధ్ర జిల్లాల్లో సుమారు 3.50 లక్షల మంది పాల రైతులు రోజుకు తొమ్మిది లక్షల లీటర్ల పాలను పంపిస్తున్నారని తెలిపారు. పాలరైతులు కష్టార్జితంతో అభివృద్ధి చెందిన విశాఖ డెయిరీ సహకార రంగం నుంచి కంపెనీల చట్టంలోకి మారి అనేక సంవత్సరాల నుంచి వచ్చిన లాభాలు, ఆస్తులను యాజమాన్యం అన్యాక్రాంతం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడు నష్టాల్లో ఉందంటూ పాల సేకరణ ధర తగ్గించి రైతులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. లీటరుకు రూ.2.60 నుంచి రూ.4 వరకు తగ్గించారని తెలిపారు. అమ్మే వాళ్లకు, కొనే పాలకు సుమారు రూ.20 వ్యత్యాసం ఉందని చెప్పారు. పాల రైతులకు విశాఖ డెయిరీ యాజమాన్యం చేస్తున్న ద్రోహాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలరైతుల సంఘం జిల్లా కార్యదర్శి గొంప కృష్ణమూర్తి పెట్టిన తీర్మానాలను రౌండ్ టేబుల్ సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బి.పెదబాబు, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, ఉపాధ్యక్షులు సిహెచ్.జగన్, సహాయ కార్యదర్శి మద్దిల రమణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల మణిబాబు, చింతాడ, కృష్ణాపురం సర్పంచులు సుబ్రహ్మణ్యం, యామిని దేవి, వసాది ఎంపిటిసి సభ్యులు గోవిందరావు, పలు సంఘాల నాయకులు గౌరీష్, చలుమూరు వెంకటరావు, పి.కోటేశ్వరరావు, చెలికాని ముత్యాలు, సిహెచ్.కుమారి, సిరికి నీరజ, తదితరులు పాల్గొన్నారు.

చిత్ర కవితా పోటీల్లో
జయపాలరావుకు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి-విజయనగరంకోట

హైదరాబాద్‌కు చెందిన విమల సాహితీ సమితి ఇటీవల నిర్వహించిన ప్రతిష్టాత్మక చిత్ర కవితా పోటీల్లో నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జివిఎస్ జయపాల రావుకు ప్రథమ బహుమతి వచ్చింది. ఈ సాహితీ సంస్థకు డాక్టర్ జల్ది విద్యాధరరావు ఐఆర్ఎస్ అధికారి వ్యవస్థాపక అధ్యక్షులుగా, డాక్టర్ రాధా కుసుమ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన రాసిన 'బుజువర్తి' అనే కవితకు ప్రథమ బహుమతి లభించింది. ఈ నేపథ్యంలో జయపాలరావును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రేఖ, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

నగర పంచాయతీలో 21 మంది ఓటర్లు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

నగర పంచాయతీలో 21 మంది ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు వేసేందుకు అర్హత కలిగి ఉన్నారని కమిషనర్ కె. అప్పలరాజు అన్నారు. సోమవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓటర్లు జాబితాను కమిషనర్ తన కార్యాలయం వద్ద ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బై ఎలక్షన్‌కు సంబంధించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఓటర్లు వివరాలను నోటీసు బోర్డులో పెట్టామన్నారు. కాగా కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి 21 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.

గ్రామంలో పాఠశాల నిర్మించాలని ఫిర్యాదు

భోగాపురం : మండలంలోని ముక్కాం పంచాయతీ చోడిపిల్లిపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణం చేయాలని ఆ గ్రామానికి చెందిన చోడిపల్లి రమేష్ అనే యువకుడు సోమవారం తహశీల్దార్ సురేష్‌తో పాటు మండల విద్యాశాఖ అధికారి రమణమూర్తికి ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో ఐదేళ్ల కిందట మూసి వేశారని తెలిపారు. దీంతో విద్యార్థులు చాలామంది చదువుకు దూరమవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అందుకు పాత భవనాన్ని కూల్చి దాని స్థానంలో కొత్త భవనం నిర్మించాలని ఆయన అధికారులను కోరారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

బొబ్బిలి : పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు నెలలుగా వర్షాలు లేకపోవడంతో వర్షాధారంగా సాగు చేస్తున్న పంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు. వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఓటర్ల జాబితా ప్రదర్శన

బొబ్బిలి : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రదర్శించారు. మున్సిపాలిటీలో 31 వార్డులకు గాను 21వ వార్డు కౌన్సిలర్ ఎం.రామారావునాయుడు రాజీనామా చేయడంతో 30 మంది కౌన్సిలర్లకు ఓటు హక్కు ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి చెప్పారు. ఎమ్మెల్యేకు, 30 మంది కౌన్సిలర్లకు మున్సిపాలిటీలో ఓటు హక్కు ఉందని ప్రకటించారు.

తెర్లాం : మండలంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను తహశీల్దార్ హేమంత్ కుమార్, ఎంపిడిఒ ఆర్.రాంబాబు, ఎంఇఒ త్రినాథరావు విడుదల చేశారు. ఈ మేరకు నోటీసు బోర్డులో వివరాలను ప్రదర్శించారు.

శకుంతలా దేవికి ఘన నివాళి

వేపాడ : మండలంలోని సోంపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులు ఆతవ రవిశంకర్, రమేష్ నాయుడు ఆధ్వర్యంలో గణిత మేధావి శకుంతలాదేవి జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిపిఎ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శకుంతలాదేవి జీవిత విశేషాలపై వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

పాఠశాల పరిశీలన

వేపాడ : మండలంలోని సింగరాయి ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం ఎంఇఒ పి.బాలభాస్కరరావు సందర్శించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యార్థులకు ఇస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్స్, పాఠశాలకు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన

వేపాడ : మండలంలోని ఆకులసీతంపేట నుంచి బ్రహ్మ లింగేశ్వర ఆలయానికి రోడ్డు నిర్మాణం కోసం ఎఇ జి.మానస.. సోమవారం స్థల పరిశీలన చేశారు. రోడ్డు మంజూరు చేయాలని ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావు ఇచ్చిన అర్జీ మేరకు కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎఇ స్థల పరిశీలన చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ కె.సన్యాసిరావు, టిడిపి నాయకులు ఎం.అప్పలసూరి పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు వేగవంతం

రామభద్రపురం : ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం కావాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి రాజు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి, ఓటర్ల నమోదును ఆయన పరిశీలించారు. ఓటరు నమోదుకు ఈ నెల ఆరో తేది చివరి రోజని తెలిపారు. అర్హతగల ఉపాధ్యాయులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బంకురు జోగినాయుడు, నాయకులు రామమూర్తి, కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

శృంగవరపుకోట : రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ పోటీలకు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎల్.శశికుమార్, మాధురి, లక్ష్మణ్, శ్రీనిధి ఎంపికయ్యారు. ఈ నెల 6, 7 తేదీల్లో అన్నమయ్య జిల్లాలో జరిగే పోటీల్లో వీరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు జి.జగదీశ్వర్‌రావు, బి.రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు జి.లక్ష్మణరావు అభినందించారు.

వరద బాధితులకు 'అమ్మ' విరాళం

విజయనగరంకోట : నగరంలోని బాలజీనగర్‌లోని అమ్మ సేవాసొసైటీ వారు విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.1,00,116చెక్కును సోమవారం ఎమ్మెల్యే పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజుకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేకమంది సహాయక సంఘాల మహిళలు, కొందరు వ్యక్తి వ్యక్తిగతంగా ఇస్తున్న విరాళాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

పక్కాగా నైపుణ్య సర్వే

బాడంగి : నైపుణ్య సర్వేను ఎక్కడా తప్పులు లేకుండా, పక్కాగా చేపట్టాలని ఎంపిడిఒ రామకృష్ణ.. వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌పిసిఐ అకౌంట్లను వినియోగంలోకి తేవాలన్నారు. అకౌంట్ రిజిష్టర్ అప్‌డేటెడ్‌గా తయారు చేసి ఉంచాలని సూచించారు. పింఛన్ల పంపిణీ పూర్తయ్యాక తిరిగి చెల్లించాల్సిన నగదును మూడు, నాలుగో తేదీలోగా వెనక్కి కట్టాలని ఆదేశించారు.

50 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-బొబ్బిలి

అక్రమంగా తరలిస్తున్న 50 మద్యం సీసాలు పోలీసులు పట్టుకున్నారు. బొబ్బిలి మండలం పక్కి గ్రామానికి చెందిన గెంబలి నరసింహమూర్తి ద్విచక్రవాహనంపై మద్యం సీసాలు తరలిస్తుండగా రాముడువలస వెళ్లే మార్గంలో పోలీసులకు పట్టుబడ్డాడు. మద్యం సీసాలను, వాహనాన్ని పట్టణ పోలీసులు సీజ్ చేశారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

మోడల్ కోడ్ కచ్చితంగా అమలు చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరంకోట

వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్‌పి వకుల్ జిందాల్

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. స్థానిక సంస్థల శాసన మండలి స్థానానికి సంబంధించి, ఉమ్మడి జిల్లా తాహశీల్దార్లు, ఎంపిడిఒలు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ అంబేద్కర్, జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను, షెడ్యూల్‌ను వివరించారు. తుది ఓటర్ల జాబితాను ఈనెల 10వ తేదీన ప్రకటిస్తామని చెప్పారు. మోడల్ కోడ్ అమలు చేయడానికి పాత ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రతీ మండలానికి తాహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఒ, ఎస్‌హెచ్‌ఒ, వీడియోగ్రాఫర్‌తో ఒక ఎంసిసి బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం మన జిల్లాలోనే ఈ ఎన్నిక జరుగుతోందని, కాబట్టి అందరి దృష్టి ఈ ఎన్నికపైనే ఉంటుందన్నారు. ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులను నిర్వహించాలని సూచించారు.

జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ, మోడల్ కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, నాయకుల నిర్వహించే సమావేశాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఎవరూ పాల్గొనకూడదని చెప్పారు. రాజకీయ పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన ఫెక్సీలు, పోస్టర్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. తనిఖీలు, సోదాలు చేసేటప్పుడు తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని చెప్పారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక దష్టి సారించాలని, బైండోవర్ కేసులు నమోదు చేయాలని, లైసెన్స్‌డ్ ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. ర్యాలీలు, ప్రదర్శనలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్‌పి స్పష్టం చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెసి సేతు మాధవన్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, ఆ జిల్లా ఎన్నికల అధికారి శ్యాంప్రసాద్, ఎస్‌పి మాధవరెడ్డి కూడా పాల్గొని తమ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను, ఎన్నికల కోడ్ అమలుకు తీసుకున్న చర్యలను వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ ఎస్.శ్రీనివాసమూర్తి, జెడ్‌పి సిఇఒ బివి సత్యనారాయణ, డిపిఒ టి.వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లాకు చెందిన తాహశీల్దార్లు, ఎంపిడిఒలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రేషన్ అధిక ధరలకు అమ్మితే చర్యలు

ప్రజాశక్తి-బొబ్బిలి

రేషన్ సరుకులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎస్ డిటి ఆర్.సాయికృష్ణ హెచ్చరించారు. కోరాడవీధిలో రేషన్ సరుకులు పంపిణీని సోమవారం ఆయన పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి రేషన్ సరుకుల పంపిణీపై ఆరాతీశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే రేషన్ సరుకులు ప్రజలకు ఇవ్వాలన్నారు. బియ్యం ఉచితంగా, కిలో కంది పప్పు రూ.67, అరకిలో పంచదార రూ.17కు ఇవ్వాలన్నారు. ప్రతి ఎండియు వాహనం వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు.

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవి
ఉత్తరాంధ్రకు కేటాయించాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఉత్తరాంధ్రకు కేటాయించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్ చేసింది. సోమవారం రింగ్ రోడ్ కృష్ణరాజపురంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నాయీబ్రాహ్మణ చైతన్య పరిషత్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపారపు వెంకటరమణ మాట్లాడారు. టిటిడి పాలకవర్గంలో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రాయలసీమ ప్రాంతానికి చెందిన నాయీ బ్రాహ్మణులకు స్థానం కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈసారి నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఉత్తరాంధ్రకు కేటాయించాలని కోరారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : బడ్డుకొండ

ప్రజాశక్తి- డెంకాడ

వైసిపి అధిష్టానం నిర్దేశించిన ఎమ్మెల్సీ అభ్యర్థిని సమిష్టిగా పనిచేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బొడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలములోని మోపాడ గ్రామం ఆయన స్వగృహంలో భోగాపురం, డెంకాడ ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీమంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆదేశాలతో జిల్లాలోని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోటాలో వైసిపి తరుపున పోటీ చేయబోయే అభ్యర్ధుని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు పూర్తి బలం వైసిపికి ఉందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమలు కాని హామీలతో ప్రజలను మోసపుచ్చే కూటమి నేతల మాటలను తిప్పుకొట్టాలన్నారు. ఈ సమావేశంలో భోగాపురం వైసిపి మండల అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, నాయకులు పడాల భాను, స్థానిక జెడ్‌పిటిసి బడుకొండ లక్ష్మి, వైస్ ఎంపిపిలు పిన్నింటి తమ్మినాయుడు, రావాడ బాబు, పడాల శ్రీను, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

సంఖ్యా బలం వైసిపిదే : శంబంగి

ప్రజాశక్తి-బొబ్బిలి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ అప్పలనాయుడు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికే సంఖ్యా బలం ఉందని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు తెలిపారు. సోమవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని వైసిపి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

విద్యా బోధన బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - వంగర

పాఠశాలల్లో విద్యాబోధన బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ వి.ఆదినారాయణ సూచించారు. సోమవారం వంగర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ముందుగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును, రికార్డ్సను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విద్యా కార్యక్రమాలతో పాటు బడి బయట పిల్లల వివరాలు, ల్యాబ్ వినియోగం వంటి పలు కార్యక్రమాలపై సమగ్రంగా రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు బేసిక్ నాలెడ్జ్‌తో పాటు పాఠ్యాంశాల పట్ల సామర్థ్యాన్ని, భాష నైపుణ్యతను పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. ఎఎంఒ ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తరగతి వారీగా విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కృషి చేయాలన్నారు.

అనంతరం ఎంఇఒ కార్యాలయంలో సిఆర్‌పిలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఇ జిల్లా కోఆర్డినేటర్ యస్.సూర్యారావు, కె.రామారావు, ఎంఇఒ-2 దుర్గారావు, హెచ్‌ఎం రమణమ్మ పాల్గొన్నారు.

గ్రామాల్లో పశుగణన

ప్రజాశక్తి- డెంకాడ

21వ జాతీయ పశు గణన కార్యక్రమం అక్టోబర్ 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం డెంకాడలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది చేస్తున్న జాతీయ పశు గణన కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వై.వి. రమణ, భోగాపురం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మహా పాత్రో పరిశీలించారు. ప్రజలు తమ పశుసంపద వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సమాచారం కోరి వచ్చిన సిబ్బంది సహకరించాలని కోరారు. ప్రతీ 5 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం ఈ విడత 4 నెలల పాటు జరుగనుందని కార్యక్రమం పూర్తయిన తరువాత జాతీయ స్థాయిలో దేశ పశు సంపద గణాంకాలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. పశుగణనలో స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ కె.సంతోష్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ కిషోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అమలు చేయాలి

ప్రజాశక్తి - భోగాపురం

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని తహశీల్దార్ సురేష్ గ్రామ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులకు సంబంధించిన ఫ్లెక్సీలు ఆయా రాజకీయ నాయకులకు సమాచారం ఇచ్చి తొలగించాలన్నారు. రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలకు ముసుగులు వేయాలని తెలిపారు. భూములకు సంబంధించిన ఆన్‌లైన్ కోసం మ్యుటిటేషన్లు పెట్టిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలో విచారించి పరిష్కరించా లన్నారు. భూములు పైకి వెళ్లి వాస్తవాలను పరిశీలించాలని తెలిపారు. ఏమైనా తప్పులు చేస్తే రైతులు ఆర్‌ఒఆర్ కోర్టుకు వెళ్లే అవకాశం ఉందని అన్నారు. అంతవరకు వెళ్లకుండా మనం చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆర్‌ఐ ఇమ్రాన్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్

విజయనగరం టౌన్ : స్థానిక కొత్తపేట నుండి వెళ్లే ప్రధాన పైపులైను మరమ్మతులకు గురికావడంతో మంగళవారం పలుప్రాంతాలకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు కమిషనర్ పి. నల్లనయ్య తెలిపారు. పైపులైను బుంగవీధి లోని రాఘవేంద్ర కాలేజీ పక్కన మరమ్మతులకు గురైందన్నారు. కావున 3, 4, 5, 11, 12 డివిజన్లోని కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఇబ ఆయా ప్రాంత ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

15లోగా జీడి రైతులు బీమా చేసుకోవాలి

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్

జీడిమామిడి రైతులు ఈ నెల 15వ తేదీలోగా బీమా డబ్బులు చెల్లించాలని ఉద్యాన శాఖాధికారి కె.వెంకటరత్నం తెలిపారు. సోమవారం మండలంలోని కాశిందొరవలస, కొత్తూరు గ్రామాల్లో బీమాపై గిరిజన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో 2100 ఎకరాల్లో జీడిమామిడి పంటను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ఎకరాకు బీమా ప్రీమియం రూ.1500 చెల్లించాలని, పంట నష్టం సంభవిస్తే రూ.30 వేలు పరిహారం అందుతుందని చెప్పారు.

రామభద్రపురం : జీడిపంటలకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించిందని ఉద్యాన శాఖాధికారి మోహన్‌కృష్ణ తెలిపారు. ఆరికతోట గ్రామంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడి రైతులు ఎకరానికి రూ.1500 ప్రీమియం చెల్లిస్తే, బీమాకు అర్హులవుతారని తెలిపారు. మాజీ సర్పంచ్ పెంకి భీమయ్య, ఎఇఒ సంధ్య పాల్గొన్నారు.

బీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలి

శృంగవరపు కోట : జీడిమామిడి తోటల బీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలని లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యదర్శి కాంద్రేగుల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూలబొడ్డవరలో జీడితోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 14 వేల ఎకరాలలో జీడిమామిడి సాగవుతోందని తెలిపారు. వీరంతా చిన్న, సన్నకారు రైతులతోపాటు ఎక్కువగా ఎస్‌టిలు ఉన్నారని తెలిపారు. పంటల బీమా ఎకరానికి రూ.1500 ఎలా చెల్లించగలరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

చెరువులో పడి కళాసీ మృతి
బీహార్‌లోని సౌర్య గ్రామ వాసిగా గుర్తింపు

ప్రజాశక్తి- రేగిడి

కష్టపడి పనిచేసి కుటుంబాన్ని పెంచి పోషిస్తానని రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చి కళాసీగా పనిచేసుకుంటున్న వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన ఘటన స్థానికులను కలచి వేసింది. పోలీసుల ఇచ్చిన సమాచారం మేరకు రేగిడి మండలం గుల్లపాడు (ఉంగరాడమెట్ట) సమీపం శ్రీ వెంకట శ్రీనివాస్ ఆయిల్ మిల్లులో కళాసీగా పనిచేస్తున్న కమలేష్ సింగ్ (27) చెరువులో పడి సోమవారం మృతి చెందారు. ఈయన బీహార్ రాష్ట్రం శౌర్య గ్రామం నుంచి ఆయిల్ మిల్లు కళాసిగా ఇక్కడకు వచ్చి పనిచేస్తున్నాడు. డ్యూటీ నుంచి ఎప్పటిలాగే ఇంటికి చేరుకుందామన్న తరుణంలో మద్యం మత్తులో ఉంగరాడ మెట్ట నుంచి మిల్లుకు వచ్చే దారిలో శీర సాగరం చెరువులో అదుపు తప్పి నీటిలో పడి మృతి చెందాడు. తోటి కార్మికులు మృతదేహాన్ని చూసి యాజమాన్యం, పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ పి. నీలావతి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. అన్ని కోణాల్లో పంచినామ నిర్వహించారు. మృతుడు కమలేష్ సింగ్ ఆదివారం మధ్యాహ్నామే చెరువులో పడి మృతి చెందినట్లు గుర్తించారు. తోటి కళాసీల ద్వారా అడ్రస్ గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం రాజాం సామాజిక ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : ఫస్ట్‌ఫ్లోర్, పి.ఐ.ఎస్. ప్రైమ్, ఎ.జి. రోడ్, 3 లాంతర్ సెంటర్, విజయనగరం.ఫోన్ :80746 56196
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 136.31 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop ,DwarakaNagar, Visakhapatnam, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
అథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, PIN – 530018, CONTACT PERSON AREA MANAGER-NAGESH, CELL NO 89192-39576

ఆక్రమణలపై చర్యలు తప్పవు : కమిషనర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రభుత్వ స్థలాలను, రహదారులను ఆక్రమిస్తే చర్యలు తప్పవని కమిషనర్ పి.నల్లనయ్య హెచ్చరించారు. సోమవారం ఉదయం ట్యాంక్ బండ్ రోడ్డు వద్దనున్న ఫుట్ పాత్‌ను ఆక్రమించిన చిరు వ్యాపారులను మందలిస్తూ ఫుట్ పాత్ మీద కాకుండా లోపటకు వెళ్లాలని సూచించారు. ఎల్‌ఐసి బిల్డింగ్ ఎదురుగా ఉన్న ప్రధాన కాలువను పరిశుభ్రపరచాలని పారిశుధ్య పర్యవేక్షకులకు ఆదేశించారు. అనంతరం ఫూల్ బాగ్ చేరుకున్న ఆయన పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రహదారులకు ఇరువైపులా పొదలు చెట్లను తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. తక్షణమే కాలువలో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారాలను తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ప్రజారోగ్యం మెరుగుపడు తుందని అన్నారు.

సీతంలో 'టిసిఎస్' ప్రతినిధుల ఇంటరాక్షన్

ప్రజాశక్తి-విజయనగరం

స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో బిల్డింగ్ సొల్యూషన్సన్ 'ఎ బిడ్డింగ్ ఇంజినీర్స్ స్టార్టర్ కిట్' అనే ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. కార్యక్రమానికి టి.సి.ఎస్. సంస్థకు చెందిన ఐటి అనలిస్ట్ భాను పవన్ రిసోర్స్ పర్సన్‌గా విచ్చేశారు. ఈ సందర్భంగా ఔత్సాహిక ఇంజినీర్లకు అవసరమైన అంశాలపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డేటా సైన్స్, ప్రోగ్రామింగ్, కోడింగ్, డేటా సెట్‌లు, సైబర్ సెక్యూరిటీ, బిఐఎస్ వంటి రంగాల గురించి వివరించారు కార్యక్రమంలో సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలిలో ఉద్యాన శాఖ గ్రామసభ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

చంద్రంపేట రైతు సేవా కేంద్రం పరిధి టెక్కలిలో ఉద్యాన వన శాఖ గ్రామసభ సోమవారం నిర్వహించారు. మండల ఉద్యాన వన శాఖాధికారి జ్యోత్స్న రాణి ఉద్యాన రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంలో భాగంగా జీడి పంటకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించిందని తెలిపారు. జీడి సాగు రైతులు ఎకరానికి 1500 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాలని సూచించారు. పంట బీమా పొందేందుకు 1 బి, ఆధార్, బ్యాంకు ఖాతా, పంట సాగు పత్రం తీసుకుని సిఎస్సిలో ఆన్లైన్ పోర్టల్‌లో ఈనెల 15లోగా నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వేణుబాబు, టెక్కలి గ్రామ సర్పంచ్ నేతేటి స్వామి నాయుడు, నాయకులు వాళ్లే అప్పలనాయుడు, గ్రామ పెద్దలు, కంది సత్యనారాయణ, వాళ్లే నాగేశ్వరరావు, కర్రోతు రాజినాయుడు, పంచాయతీ కార్యదర్శి మహంతి వెంకటరావు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి- డెంకాడ

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో వేలం పాట వేసి బెల్టు షాపులను నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ఎ. సన్యాసినాయుడు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం మండలంలో లైసెన్స్ పొందిన మద్యం షాపుల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం, వేలం వేయడం వంటి కార్యక్రమాలను చేపట్టకూడదన్నారు. అలా చేస్తే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడమే కాకుండా షాపులు లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. మండలం లో ఐదు లైసెన్స్ మద్యం షాపులు ఉన్నాయని వాటి పరిధిలో ఎటువంటి బెల్టు షాపులు నిర్వహించరాదని తెలిపారు. బెల్ట్ షాప్‌లో మద్యం దొరికితే దాని పరిధిలో ఉన్న లైసెన్స్ షాపుకు మొదటదఫాగా రూ.5లక్షలు జరిమానాతో పాటు షాపు లైసెన్సును రద్దు చేస్తామన్నారు.

BEFORE THE MOTAR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM XVI ADDITIONAL DISTRICT. JUDGE COURT AT NANDIGAMA, NTR DT. A.P.
MOVP No. 9/2023
BETWEEN:-
1.Maguluri Subbarao S/o.Devasahayam
2.Maguluri Naveen S/o.Subbarao
3.Maguluri Deva S/o Subbarao.
... PETITIONER's
AND
1.Satyender Singh..R1
2.S.R.Logistics ... R2
3.Tata Aig General Insurance Eco...
R3... Respondents
To :-S.R.Logistics Rep. By its Authorised person Choudhary Jugperweshs S/o. Lokram choudhary, R/o.D.No.1-17-11/B, Gokapeta, Vizianagaram-535003 A.P.
Please take notice that the above name petitioners got field the above petition. In MVOP 9/2023.For Compensation against you. i.e.Respondent No. 2(R2).and same stands posted to 13-11-2024.For your appearance. There fore you are here by directed by this notice to attend before this court as the said date at. 10.30.am.Either in person or through your advocate to answer the claim. Else the matter will be decided in your absence.
//By Order of the Court//
Sd/- BONDALAPATI RAMAKRISHNA, Bsc, LLB, ADVOCATE, Nandigama, Ntr DT. Cell. 9912731242

BEFORE THE MOTAR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM XVI ADDITIONAL DISTRICT. JUDGE COURT AT NANDIGAMA, NTR DT. A.P.
MOVP No. 8
BETWEEN:-
1.Maguluri Subbarao S/o.Devasahayam
.... PETITIONER/INJURED
AND
1.Satyender Singh..R1
2.S.R.Logistics ... R2
3.Tata AigGeneral Insurance Eco...
R3... Respondents
To :-S.R.Logistics Rep. By its Authorised person Choudhary Jugperweshs S/o. Lokramchoudhary, R/o.D.No.1-17-11/B, Gokapeta, Vizianagaram-535003 A.P. Owener of lorry bearing No. AP39TG 1890.
Please take notice that the above name petitioners got field the above petition. In MVOP 8/2023.For Compensation against you. i.e.Respondent No. 2(R2).and same stands posted to 12-11-2024.For your appearance. There fore you are here by directed by this notice to attend before this court as the said date at. 10.30.am.Either in person or through your advocate to answer the claim. Else the matter will be decided in your absence.
//By Order of the Court//
Sd/- BONDALAPATI RAMAKRISHNA, Bsc, LLB, ADVOCATE, Nandigama, Ntr DT. Cell. 9912731242

BEFORE THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE COURT AT GAJAPATHINAGARAM
O.S.No.5 of 2024
Between:
Puramaneni Bitramnaidu .....Plaintiff
And:
Namala Giri Kumari & Others ....Defendants
TO
DEFENDANT No.2:
Kantubuktha Dhanalakshmi, W/O.late Sattibabu, Nagavamsam Street, Vizianagaram.
DEFENDANT No.5: Jarajapu Kiran Kumar, S/O.Eswara Rao, Plot No.692, Gowthami Nagar, Vuda Colony, Vizianagaram.
NOTICE
Please take notice that the above matter is posted to **dt.20-11-2024** for notice to the defendant Nos.2 & 5. So, you should appear in person or through an Advocate at **10-30 a.m.,** on the above said date before the said court. If you fail to appear before the said court on the said date, the matter will be decided in your absence and set you exparte.
By Order of the Court.
Sri U. RAVI SANKAR
Advocate for the Plaintiff
Maharanipeta
VIZIANAGARAM
ANDHRA PRADESH
Ph: 98496 39233

BEFORE THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VIZIANAGARAM
A.S.No.4/2024 :: I.A.No.1281/2024
Between:
Smt. Challa Syamala ......Appellant
And:
Helima Begum .....Respondent
TO
RESPONDENT:
Helima Begum, W/O.Srinu Rehman, C/O.Mohammad Aslam, D.No.25-3-22, Opp: Satish Kiran Shop, Near: PWD Office, Sunkari Veedhi, Vizianagaram.
NOTICE
Please take notice that the above matter is posted to **dt.12-11-2024** for notice to the respondent. So, you should appear in person or through an Advocate at **10-30 a.m.,** on the above said date before the said court. If you fail to appear before the said court on the said date, the matter will be decided in your absence and set you exparte.
By Order of the Court.
Sri U. RAVI SANKAR
Advocate for the Appellant
Maharanipeta
VIZIANAGARAM
ANDHRA PRADESH
Ph: 98496 39233